


# ఈకాలం వార్త

THE HONEST TELUGU DAILY




బుధవారం 01-04-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :153 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

### ప్రపంచ మార్కెట్లో సెమీకండక్టర్

## సప్లయర్గా భారత్

**గుజరాత్లోని సనంద్ కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్ ప్రారంభం**

- ఇది కేవలం పారిశ్రామిక విధానం మాత్రమే కాదు, భారతదేశ ఆత్మవిశ్వాసానికి నిదర్శనం సెమీకండక్టర్ సప్లై చైన్ లో ఒక భారతీయ కంపెనీ చేరడం చాలా గర్వకారణం
- ప్రతి ఉత్పత్తి రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యం
- ప్రధాని నరేంద్ర మోడీ



దేశంలోని ప్రతి ఉత్పత్తి రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా గత బడ్జెట్లో తాము సెమీకండక్టర్ మిషన్ 2ను ప్రారంభించామని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. గుజరాత్లోని సనంద్ కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపచం సెమీకండక్టర్ సప్లై చైన్లో ఒక భారతీయ కంపెనీ చేరడం చాలా గర్వకారణమని అన్నారు.

### అన్ని మతాలు సహనాన్ని

## శాంతిని బోధిస్తాయి



- పశ్చిమాసియాలో యుద్ధం వేళ దలైలామా కీలక వ్యాఖ్యలు యుద్ధ ప్రాంతంలో శాంతి కోసం పోప్ లియో 14 చేసిన విజ్ఞప్తి సమంజసం

పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో టిబెట్ బౌద్ధమత ఆధ్యాత్మిక గురువు, నోబెల్ గ్రహీత దలైలామా చేశారు. అన్ని కీలక మతాలు వ్యాఖ్యలు సహనాన్ని, శాంతిని బోధిస్తాయని తెలిపారు. హింసను ఖండిస్తాయని పేర్కొన్నారు.

### ప్రజాస్వామ్య పద్ధతిలో మూసీ

## పునర్జీవనం పనులు

- 15 రోజులపాటు ప్రజల అభిప్రాయాలను ఆన్లైన్లో నమోదు చేసుకుంటాం
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ అవుతుంది
- అధికారులకు 24/7 మూసి సబ్ కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
  మూసి పునర్జీవనం పనులు ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగుతాయని డిప్యూటీ సీఎం, మూసి క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు అన్నారు



మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి, మూసి క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యుడు పొన్నం ప్రభాకర్ తో కలిసి మూసి పునర్జీవనం పనుల ప్రగతిపై సవివరంగా అధికారులతో చర్చించారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడి ద్వారా మూసి పునర్జీవనంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు.

## త్వరలో తుళ్లూరులో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం: బాలకృష్ణ



క్యాన్సర్ చికిత్స అందరికీ అందుబాటులో ఉంచాలనేదే తమ లక్ష్యమని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆస్పత్రిలో అడ్వాన్స్డ్ అల్ట్రాసౌండ్ సహా పలు పరికరాలు, అంబులెన్స్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. "బీడీఎల్ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని ఆస్పత్రికి విరాళంగా ఇచ్చారు. ఏఐ సాంకేతికత కలిగిన యంత్రం ఇది. తక్కువ సమయంలోనే స్కానింగ్ చేసి కచ్చితత్వంతో కూడిన ఫలితాలను అందిస్తుంది. దాతల సహకారంతో ఆస్పత్రిలో పేదలకు మెరుగైన సేవలు అందించగలుతున్నాం. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు, పారిశ్రామికవేత్తలు, దాతల సహకారంతో ఆస్పత్రి ఈ స్థాయికి చేరింది. త్వరలో దీన్ని విస్తరిస్తాం.

### మహిళా సాధికారతకు

## 'మహాలక్ష్మి' కిరీటం

- పథకం ద్వారా మహిళలకు రూ. 10 వేల కోట్ల ఆర్థిక వెసులుబాటు
- అభినందన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క,



తెలంగాణలో మహిళా సాధికారత దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం వేసిన అడుగులు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఇప్పటివరకు మహిళలు సుమారు 290 కోట్ల సార్లు ప్రయాణించి, తద్వారా 10 వేల కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్నారని ప్రభుత్వం ప్రకటించింది.



## ఓబీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి

రాజకీయం, విద్య, ఉద్యోగ రంగాల్లో ఓబీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని వివిధ రాష్ట్రాలకు చెందిన విభిన్న పార్టీల ఓబీసీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇక్కడి తెలంగాణ భవన్లోని అంబేడ్కర్ ఆడిటోరియంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సెమినార్లో పాల్గొన్న ఎంపీలు ఆర్.కృష్ణయ్య, బీదమస్తాన్రావు, బస్తిపాటినాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ, కలిశెట్టి అప్పలనాయుడు, పుట్టా మహేశ్కుమార్, కోరుతామన్నారు.

## గ్రామ సభలను విజయవంతం చేయాలి

- ప్రజల స్వరాన్ని ప్రతిబింబించే వేదికలుగా గ్రామ సభలు జరగాలి
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి సీతక్క



"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారులతో మంత్రి సీతక్క మంగళవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ దివ్యదేవరాజన్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా గురువారం నాడు గ్రామ సభలు నిర్వహించనున్న నేపథ్యంలో వాటి నిర్వహణపై మంత్రి సీతక్క అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఉద్యోగాలపై సీఎం రేవంత్‌రెడ్డివి కాకి లెక్కలు

ఆరు గ్యారంటీలను అమలు చేస్తామంటూ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్ డొల్ల అని.. అందుకే దానికి సంబంధించిన పత్రాలను చించివేశామని చెప్పారు.



హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."తెలంగాణ ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోంది. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. కోటి మంది మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ మోసాన్ని తెలిపేందుకు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపాం. నీటిపారుదల శాఖ పద్దుపై చర్చ సమయంలో మమ్మల్ని సస్పెండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్లు, ఉద్యోగాలపై నిలదీశాం. 16వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు సభలో ప్రభుత్వమే చెప్పింది. సీఎం రేవంత్ మాత్రం 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు కాకి లెక్కలు చెబుతున్నారు. శాసనసభలో సీఎం పహిల్వాన్ భాష మాట్లాడారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై మా పోరాటం కొనసాగుతుంది" అని హరీశ్‌రావు అన్నారు.

## తెలంగాణలో 8 మంది అదనపు ఎస్పీలకు పదోన్నతి




హైదరాబాద్: రాష్ట్రంలో 8 మంది అదనపు ఎస్పీలకు.. ఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందిన వారిని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని తెలిపింది. ఈ మేరకు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు.

# కిన్నెరసాని గురుకులంలో 'ఇనుము' మాయం.. టెండర్లు లేకుండానే స్ర్కాప్ విక్రయం!

**- నిబంధనలకు విరుద్ధంగా లక్షల విలువైన ఐరన్, ఫర్నిచర్ విక్రయం**
**- ఐటీడీఏ నిధులతో మరమ్మతులు.. పాత సామాగ్రిపై ప్రిన్సిపాల్ 'కన్నేసిన' వైనం**
**- 'మా ఇష్టం.. ఎవరికీ జవాబు చెప్పం' అంటూ ప్రిన్సిపాల్ చిందులు**





ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలోని పాత సామాగ్రిని (స్ర్కాప్) విక్రయించాలంటే బహిరంగ టెండర్లు పిలవాలి, ఉన్నతాధికారుల సమక్షంలో వేలం వేయాలి. కానీ, పాల్వంచ మండలంలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల లో మాత్రం ఇవేవీ పట్టవు. 'మా స్కూలు.. మా ఇష్టం' అన్నట్లుగా ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్న తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. లక్షల రూపాయల విలువ చేసే ప్రభుత్వ ఆస్తిని కారుచౌకగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరమ్మతుల మాటున మాయాజాలం ఇటీవల ఐటీడీఏ ద్వారా పాఠశాల డైనింగ్ హాల్ మరియు ఇతర మరమ్మతుల కోసం రూ. 25 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ పనుల్లో భాగంగా పాత రేకులు, వాటి కింద ఉన్న బరువైన ఐరన్ పైపులు, యాంగ్యులర్లు, పాత బెంచీలు, కుర్చీలు వంటి సామాగ్రిని తొలగించారు. వీటి విలువ మార్కెట్ ధర ప్రకారం లక్షల్లో ఉంటుందని అంచనా. అయితే, ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా, కనీసం జీఎస్టీ కూడా లేని ఒక వ్యక్తికి ఈ సామాగ్రిని గుట్టుచప్పుడు కాకుండా అప్పగించినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా విస్తుపోయే సమాధానం వచ్చింది. "మా స్కూల్ వస్తువులు మేము ఇచ్చుకుంటున్నాం.. ఏ అధికారితో మాకు సంబంధం లేదు.. మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ఆస్తిని విక్రయించేటప్పుడు సంబంధిత శాఖాధికారుల పర్యవేక్షణ ఉండాలి. కానీ ఇక్కడ ఎంత మొత్తం స్ర్కాప్ బయటకు పోయింది ఎంత ఆదాయం వచ్చింది అన్నదానిపై ఎలాంటి స్పష్టత లేదు. ప్రభుత్వ ఆస్తిని అమ్ముకుంటున్నా ఉన్నతాధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అసలు టెండర్ ప్రక్రియలో ఎంతమంది పాల్గొన్నారు? ఎవరికి ఏ ప్రాతిపదికన ఈ పని అప్పగించారు అనే విషయాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సర్క్యులర్ల పేరుతో పనులు చేస్తూ, పాత సామాగ్రిని మాత్రం సొంత ఆస్తిలా అమ్ముకోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అమ్రాబాద్ మండల కేంద్రంలో పెద్దపులి దాడిలో పాడి ఆవు మృతి

**- ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమలాపాల్ మండలం మన్ననూర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో పాడి ఆవుపై పెద్దపులి దాడి చేసింది. వివరాల్లోకి వెళితే మన్ననూరు గ్రామానికి చెందిన రైతు చిన్న కృష్ణయ్యకు చెందిన వాడి ఆవుపై అటవీ ప్రాంతంలో పెద్దపులి దాడి చేయడంతో ఆవు మృతి చెందింది. సుమారు రూ.60 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. విశాఖ అధికారులు మరియు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు. అటవీ శాఖ అధికారులు పులి దాడి చేసినటువంటి ఘటన స్థలాన్ని పరిశీలించి పులి అడుగుజాడలను సేకరించారు. పులి సంచారంతో స్థానిక గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయంలో పొలం పనులకు వెళ్లే రైతులు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

# ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు

**- ఘనంగా సన్మానించిన ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఆర్టీసీ డిపోలో ఒకేరోజు నలుగురికి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అచ్చంపేట డిపోలో పనిచేస్తున్న కార్మికులు నారుమొల్ల బాలస్వామి, తిరుపతయ్య, కృష్ణ, వెంకటయ్యల ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి జీవితంలో ఉద్యోగ విరమణ తప్పదని ఆయన తెలిపారు. ఉద్యోగ విరమణ తీసుకుంటున్నటువంటి నారుమళ్ళ బాలస్వామిని టిడబ్ల్యూజేఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దుమార్ల భాస్కర్ పూలమాలలతో శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగ కార్మిక సంఘాల నాయకులు వారిని ఘనంగా పూలమాలలు వేసి శాలవాలతో సత్కరించారు.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే నియమాకం

**- బాలరాజు నియమాకంపట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి శ్రేణులు**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర నాయకత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. గత కొంతకాలంగా బిజెపిలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బాలరాజు రాజకీయ అనుభవం నియోజక వర్గంలో ఆయనకున్న పట్టణం గుర్తించి పార్టీ ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బిజెపి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం తో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో బిజెపిని బలోపేతం చేసేందుకు ప్రజల సమస్యలపై పోరాడేందుకు శాయశక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు బాలరాజు నియామకం పట్ల బీజేపీ శ్రేణులు ఆయన అభిమానులు కార్యకర్తలు హర్ష వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రానికి టాయిలెట్ల నిర్మాణానికి శ్రీకారం



హుజురాబాద్ పురపాలక సంఘం 13వ వార్డు పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో టాయిలెట్లు లేకపోవడంతో చిన్నారులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను అంగన్వాడీ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురాగా, 13వ వార్డు కౌన్సిలర్ సందమల్ల పుణ్యాబాబు, 12వ వార్డు కౌన్సిలర్ రవీందర్ రావు మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కమిషనర్ దృష్టికి వివరించారు.అధికారులు స్పందించి, కరీంనగర్ అంగన్వాడీ సీడీపీఓ ద్వారా కేంద్రానికి టాయిలెట్లను మంజూరు చేయించారు. మంజూరైన పనులకు మంగళవారం ముగ్గు పోసి ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్ రావు, మున్సిపల్ ఏఈ సుధాకర్ రెడ్డి, వార్డు ఆఫీసర్ నాగరాజు, అంగన్వాడీ సిబ్బంది, కాంట్రాక్టర్ తిరుమల్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి తెలంగాణ జాగృతిలోకి... కూర సురేష్ పటేల్.



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పనిచేస్తున్న ప్రస్తుత బిఆర్ఎస్ నాయకుడు కూర సురేష్ పటేల్, మంగళవారం రోజు హైదరాబాదులోని జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు వీరితోపాటు, ఎర్ర నరసయ్య, రంగారావు, ఉన్నారు,కూర సురేష్ పటేల్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గం అభివృద్ధి ముఖ్యమని, తెలంగాణ జాగృతి వల్ల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.బిఆర్ఎస్ విడిచిన కీలక నేత.. మున్నూరు కాపు సామాజిక వర్గం నేత.2001తెలంగాణ పోరాటం నుండి తెలంగాణ ఉద్యమకారుడు బీసీ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ముద్దుబిడ్డ, బి ఆర్ ఎస్ పార్టీని వీడడం.. చర్చనీయంగా మారిపోయింది.. ప్రస్తుతం రాష్ట్ర మున్నూరుకాపు ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న ముఖ్య నాయకుడు మండలంలో అత్యధిక జనాభా గలిగిన మున్నూరుకాపు సామాజిక వర్గం నేత రాష్ట్రంలో ప్రముఖులు మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా నాయకులు ప్రజాప్రతినిధు లతో పాటు మంచి పట్టున నాయకుడు ఇప్పుడు జన జాగృతి పార్టీలోకి చేరడం బి ఆర్ ఎస్ కు పెద్ద ఎదురు దెబ్బ అని చెప్పుకోవచ్చు, సామాజిక వర్గం న్యాయం జరుగుతలేదని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం నుండి ఇప్పటివరకు 2001 నుండి 2026 వరకు పార్టీలో కీలకంగా పని చేసినప్పటికీ బీసీ సామాజిక వర్గానికి అందులో మున్నూరు కాపు సామాజిక వర్గానికి గుర్తింపు రాలేదని, దానికి తోడు ఒక పార్టీ కార్యకర్త ఎన్ని సంవత్సరాలు పని చేసినప్పటికీ ఒక ఎమ్మెల్యే ను నేరుగా కలవకపోవడం సమస్య చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్న ఎంతోమంది ఉన్నారని, సరియైన గుర్తింపు లేక పార్టీ వీడినట్టు సమాచారం.

# ఆర్మూర్‌లో ఈద్ మిలాప్ సామరస్యానికి పిలుపు




ఆర్మూర్‌లో జమాత్-ఎ-ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రముఖులు శాంతి, ఐక్యతపై సందేశాలు అందించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గౌస్ రహ్మాన్ మాట్లాడుతూ సమాజంలో అపోహలను తొలగించి పరస్పర సంబంధాలను బలపరచాలని, ఖురాన్ మానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు.జమాత్-ఎ-ఇస్లామీ హింద్ తెలంగాణ శాసన సభ్యుడు ఎం.ఎన్. బేగ్ జాహిద్ అధ్యక్షత వహిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మతాల మధ్య సౌహార్దాన్ని పెంపొందిస్తాయని అన్నారు.బీజేపీ కౌన్సిలర్ యామద్రి భాస్కర్, గోల్గొథ చర్చి పాస్టర్ రత్నం, అంబేద్కర్ యోజన సంఘం అధ్యక్షుడు లింగన్న తదితరులు మాట్లాడుతూ అన్ని మతాలు శాంతినే బోధిస్తాయని, పరస్పర గౌరవం అవసరమని పేర్కొన్నారు.జమాత్-ఎ-ఇస్లామీ హింద్ ఆర్మూర్ టౌన్ అధ్యక్షుడు అస్లం బిన్ ముహ్సిన్ తన ప్రసంగంలో జమాత్-ఎ-ఇస్లామీ హింద్ ఎల్లప్పుడూ శాంతి సందేశాన్ని వ్యాప్తి చేస్తుందని తెలిపారు. సమాజంలో అన్ని మతాలను కలుపుకొని ముందుకు తీసుకెళ్లడం, మానవ సేవే ప్రధాన లక్ష్యమని, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ గోనే లహరి రఘు గారిని ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం తాజాగా ఎన్నికైన కౌన్సిలర్లకు శాలువా కప్పి మోమెంటోలు అందజేసి సన్మానం చేశారు.సయ్యద్ రషీద్ అలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చివరగా మర్కజీ కమిటీ మరియు ఇతర కమిటీలకు చెందిన నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు కూడా సన్మానం చేశారు.

# ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను గాలికి వదిలేసింది :మాజీ మంత్రి కొప్పుల

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకు : మాజీ మంత్రి కొప్పుల**

జగిత్యాల ఎస్టీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులను చితకబాదడం, మంచిర్యాల జిల్లా చెన్నూరు సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో విద్యార్థిని మరణం వంటి సంఘటనలపై కాంగ్రెస్ సర్కార్ పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి చెందినవని, గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని విమర్శించారు జగిత్యాల ఎస్టీ హాస్టల్ ఘటన వారం రోజుల క్రితం జగిత్యాల ఎస్టీ బాలుర హాస్టల్‌లో కామాటి శ్రీనివాస్ అనే వ్యక్తి మద్యం మత్తులో రాత్రి పడుకున్న విద్యార్థులను చీపురుతో చితకబాదడాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ఘటన వారం రోజుల క్రితం జరిగిందని దాన్ని దాచే ప్రయత్నం చేశారని, అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు మంచిర్యాల జిల్లా చెన్నూరు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 7వ తరగతి విద్యార్థిని శ్రీ హిందూ గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మరణించిందని, ఈ సంఘటనపై ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చర్యలు తీసుకోలేకపోవడం దురదృష్టకరమని ఈశ్వర్ అన్నారు తెలంగాణలో గత రెండేళ్లలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు సహా 126 మంది విద్యార్థులు మృతి చెందారు, వీరిలో 54 మంది బాలికలు, 72 మంది బాలురు. నాణ్యమైన ఆహారం లేకపోవడం, కలుషిత ఆహారం, మానసిక ఒత్తిడి, పర్యవేక్షణ లోపాలే కారణమని ఆయన విమర్శిస్తున్నారు.ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను గాలికి వదిలేసిందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు దళిత ఆదివాసుల పదవులు ఇచ్చాం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల్లో చదువుకున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు



ఎందుకని ప్రశ్నించారు.పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

19

# శ్రీ గాయత్రి ఆశ్రమంలో రిటైర్డ్ ఉద్యోగులతో ఆత్మీయ స్పర్శ కార్యక్రమం

**– ప్రేమ్ సుస్థిర గురూజీ 65 వ పుట్టిన రోజు వేడుకలు**



దమ్మపేట మండల కేంద్రంలో గల గాయత్రీ ఆశ్రమం వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర గురూజీ తన 65 వ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం శ్రీ గాయత్రి ఆశ్రమం లో రిటైర్డ్ ఉద్యోగుల తో ఆత్మీయ స్పర్శ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా భక్త బృందం, రామదండు భక్తులు చుట్టూ ప్రక్క ప్రాంతాల గాయత్రీ అమ్మవారి భక్తులు పాల్గొన్నారు. గురూజీ మాట్లాడుతూ 2001వ సంవత్సరం లో ప్రారంభం అయిన ఆశ్రమం 2026 జూన్ 23,24 సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించనున్నాము అని తెలియజేశారు. అన్న ప్రసాదం స్టీల్ ప్లేటులో, మంచినీరు స్టీల్ గ్లాసులో వాడటం ప్లాస్టిక్ వాడకుండా పర్యావరణం రక్షించడంలో ఆశ్రమ నియమము ఆదర్శం అన్నారు. ప్రస్తుతము జీవిస్తున్న కుటుంబాల్లో పెద్ద వాళ్ళను గౌరవించని పరిస్థితి చాలా బాధాకరం కల్గిస్తుంది అన్నారు, మహిళలను గౌరవించని సంప్రదాయం సమాజంలో కొనసాగటం ఆవేదన కల్గిస్తుంది చేశారు. ఆదిశంకరాచార్యులు సనాతన ధర్మాన్ని, దేశవ్యాప్తంగా నాలుగు దిక్కులా పీఠాలను స్థాపించారు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొట్ట మొదటగా అమర యోగి మరియు గురువు మహావతార్ బాబాజీ విగ్రహ స్థాపన ఆధ్యాత్మికతకు, ధ్యానానికి ప్రతీకగా ఆశ్రమంలో నెలకొల్పాము అన్నారు. ఏప్రిల్ 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12 వరకు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించబోతున్నాం అని తెలియజేశారు. హనుమాన్ చాలీసా భక్త బృందం సభ్యులకు అమ్మవారి చీరలను ఇచ్చి వారి సేవలను కొనియాడారు. రిటైర్డ్ ఉద్యోగుల సమక్షంలో రావెల్లి అజయ్ కుమార్, అద్దంకి లక్ష్మీనారాయణ లను శాలువాలతో సత్కరించారు. ఆశ్రమంలో భక్తులు తోడుంటే మరిన్నీ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేద్దాం అన్నారు. ఆశ్రమముకు సేవకులు కావాలి అన్నారు. మిత్రులు వరప్రసాద్ తో గల సాన్నిహిత్యం తెలియజేశారు. గడిచిన పాతిక సంవత్సరాలలో దమ్మపేట మండల చుట్టూ ప్రక్కల చాలా మంది తనకు, ఆశ్రమంకు సహాయ సహకారాలు అందించారు అని తెలియజేశారు. నెలలో 15 రోజులు ఆశ్రమంలోనే అందుబాటులో ఉంటాను అని, మీ కుటుంబంలో పుట్టిన రోజు వేడుకలు, వివాహ వార్షికోత్సవాలు కుటుంబ సభ్యులు చేయకపోతే ముందస్తుగా సమాచారం ఇస్తే నేను చేస్తాను అన్నారు. తదనంతరం భక్తులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన వృద్ధులు తినటానికి స్వయంగా ఆహారం అందించారు. వచ్చినవారికి అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సూర్యనారాయణ, నంగెడ్ల కనకదుర్గ, తిరునగరి సంధ్య, వర్ధనమ్మ, మాడా వైకుంఠరావు, అత్యం వెంకటేశ్వరరావు, పసుమర్తి రామభద్రం కుసుమాంబ, మధు, షేక్ గోరె, పిట్టల రాంబాబు, చిక్కాల శ్రీనివాసరావు, కారుమూరి సతీష్, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా శ్రీను రమణి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారత హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుక.



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ పట్టణం కేంద్రంలో విశ్వభారత హైస్కూల్లో ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలును ఘనంగా నిర్వహించడం జరిగింది.గ్రాడ్యుయేషన్ డే (పట్టభద్రుల ఉత్సవం) అనేది విద్యార్థుల విద్యా ప్రయాణంలో కఠిన శ్రమ, అంకితభావానికి గుర్తుగా జరుపుకునే ఒక పట్టభద్రుల ఉత్సవం ముఖ్యమైన మైలురాయి. ఇది విద్యార్థి జీవితంలో ఒక అధ్యాయం ముగిసి, కొత్త అధ్యాయం (ఉద్యోగం లేదా ఉన్నత విద్య) ప్రారంభమయ్యే శు భదినం అని తెలియజేశారు. ఇది విద్యార్థులలో గర్వం, సాధన భావనను పెంచుతుంది.సాధారణంగా, విద్యార్థులు ప్రత్యేక దుస్తులు (గౌన్లు, టోపీలు) ధరించి, వేదికపైకి వెళ్లి తమ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి హై స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు ఈ వేడుకలో పాల్గొంటారు.

# చెన్నారావుపేట పీఏసీఎస్ లో 3.30 కోట్ల నష్టం మరియు ఆర్థిక అవకతవకలు రీ-ఆడిట్ నిర్వహించాలని డిమాండ్

**– మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి..**

?చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారీ ఆర్థిక అక్రమాలు మరియు తప్పుడు ఆడిట్ నివేదికలు బయటపడటంతో, తక్షణమే రీ-ఆడిట్ (టెస్ట్ ఆడిట్) నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు అధికారిక విజ్ఞప్తిని మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సంఘం ఈ ఏడాది ఏకంగా ?3,30,14,720.40 ఆపరేషనల్ నష్టాన్ని చవిచూసినప్పటికీ, అధికారిక ఆడిట్ సర్టిఫికేట్ (నం. 139/2024-25) లో మాత్రం 1.20 కోట్లకు పైగా "నికర లాభం" ఉన్నట్లు చూపడం జరిగింది.గత కొన్ని సంవత్సరాల లాభాలను ( రిజర్వ్) ప్రస్తుత నష్టంతో సర్దుబాటు చేయడం ద్వారా, సంఘం దివాళా తీసిన నిజాన్ని రైతుల నుండి మరియు ప్రజల నుండి దాచిపెట్టడానికి ప్రయత్నించినట్లు స్పష్టమవుతోంది. గుర్తించిన ప్రధాన అక్రమాలు భారీ వడ్డీ లోటు సంఘం వివిధ సంస్థల నుండి తీసుకున్న అప్పులకు ?2.20 కోట్ల వడ్డీ చెల్లించగా, సభ్యుల నుండి కేవలం 29 లక్షలు మాత్రమే వడ్డీ రూపంలో వసూలు చేసింది.ఇది సంఘం యొక్క రుణ నిర్వహణ వైఫల్యానికి నిదర్శనం. అనుమానాస్పద గోదాం మరమ్మతుల పేరుతో ఎలాంటి పారదర్శకమైన టెండర్ ప్రక్రియ లేకుండా, క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించకుండానే 45,47,700.00 ఖర్చు చేసినట్లు చూపారు.సంఘం నిధులతో చేపట్టిన భూమి కొనుగోలు (ల్యాండ్ పర్చేస్) మరియు గోదాం మరమ్మతుల్లో నిబంధనలకు విరుద్ధంగా



వ్యవహరించారని, దీనివల్ల రైతులకు చెందాల్సిన కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపిస్తూ.. తక్షణమే రీ-ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేయడం జరిగింది. భూమి కొనుగోలు లావాదేవీలు మరియు సివిల్ పనులపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి,బాధ్యులైన కమిటీ సభ్యులు మరియు ఉద్యోగులపై సెక్షన్ 60, (సర్ చార్జి కింద) కింద చర్యలు తీసుకొని,ఆ సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.?తప్పుడు ఆడిట్ గ్రేడింగ్: సంఘం మూలధనం కరిగిపోతున్నా, 1.35 కోట్ల మొండి బకాయిలు (ఎన్పిఏఎస్) ఉన్నా కూడా దీనికి "బి" గ్రేడ్ కేటాయించడం ఆడిట్ నిబంధనలకు విరుద్ధం.ప్రస్తుత ఆడిట్ నివేదిక కేవలం మేనేజింగ్ కమిటీని బాధ్యతల నుండి తప్పించడానికి ప్రయత్నిస్తున్నారని డైరెక్టర్ ఆఫ్ కోఆపరేటివ్ ఆడిట్ వెంటనే స్పందించి,ఈ ఆడిట్ సర్టిఫికేట్‌ను రద్దు చేయాలి.ఇతర జిల్లాకు చెందిన నిష్పాక్షిక అధికారి ద్వారా రీ-ఆడిట్ నిర్వహించాలి. అధికారులు స్పందించని యెడల, రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం లోకాయుక్తను పిల్ ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి.నర్సింగరావు



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి పట్టణం లోని మహాలక్ష్మమ్మ టెంపుల్ వద్ద నుండి వీర హనుమాన్ శోభాయాత్ర టెంకాయ కొట్టి ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ర్యాలీలో పాల్గొని ఉత్సాహపరిచినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నాయకులు ఆకుల లింగారెడ్డి ఆదిరెడ్డి కర్ణాకర్ రావు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ స్వాముల బిక్ష కార్యక్రమం కు హాజరైన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ జువ్వాడి. నర్సింగరావు



జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ధర్మారం గ్రామ సర్పంచ్ రంజిత్ ( హనుమాన్ దీక్ష స్వామి) స్వాములకు బీక్ష నిర్వహణ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి. నర్సింగరావు హాజరైనారు ఈ కార్యక్రమంలో జువ్వాడి వెంట ఆకుల లింగారెడ్డి ఆదిరెడ్డి కర్ణాకర్ రావు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు హనుమాన్ ధీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ సంపూర్ణ సంగ్రామ్ పటేల్

**– మాజీ ఎంపిటిసి మారుతిరావు పటేల్**



సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కమల్ పల్లి గ్రామపంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని మంగళవారం రోజు మాజీ సర్పంచ్ సంపూర్ణ సంగ్రామ్ పటేల్ మరియు మాజీ ఎంపీటీసీ మారుతి రావు పటేల్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సంపూర్ణ సంగ్రామ్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షుడు హనుమంతరావు పటేల్ సహకారంతో ఎంపీ సహాయక నిధుల నుంచి మంజూరైన రూ. 5 లక్షలు నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు మా ప్రభుత్వం ఎంపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారు.మేము అధికారంలో ఉన్న లేకున్నా అభివృద్ధి పనులు మాత్రం చేస్తూనే ఉంటాం ఇదే మా సిద్ధాంతం ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించడమే లక్ష్యంగా, ఎంపీ నిధుల నుంచి రూ. 5,00000/- లక్షలతో ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. అభివృద్ధి పనులలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదు. నాణ్యమైన రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తెస్తాం. గ్రామాలు అభివృద్ధి చెందితేనే, దేశం ప్రగతి పథంలో పయనిస్తుంది. అనారు. మరియు కాంగ్రెస్ ప్రభుత్వం ఆయంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పడానికి ఇందిరమ్మ ఇల్లు సిసి రోడ్లు నిలువెత్తు నిదర్శనమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు ధర్మారం సంజీవులు, మాజీ ఉపసర్పంచ్ మోహన్, వాడ నెంబర్లు బండారి మల్లేష్, రాజారాం, ఖాజ, బత్తిని మహేష్, బిక్కు సాబు, బత్తిని దశరథ్ యువకులు బత్తిని సాయి, పండరి వసంత్,అలిగి మచ్చేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పిరమల్ ఫైనాన్స్ బ్యాంక్ ని ప్రారంభించిన - రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన నూతన బ్రాంచ్ ను వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా: గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పిరమల్ ఫైనాన్స్ బ్యాంకు ను టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ యాజమాన్యం,బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్రబాబు యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, రవీంద్రాచారి,మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి నల్లబెల్లి మండల ఉపాధ్యక్షులు గుర్రం నరేష్, అబ్బరబోయిన రాజు,తిమ్మాపురం శివ,తౌటం నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలి

**– టిఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గ నాయకులు గుండె రామనర్సయ్య**




దంతాలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని గుండె రామనర్సయ్య బిఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గం నాయకులు కోరారు. ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ మేడం కి మెమొరాండం అందజేశారు. ఎండాకాలం నేపథ్యంలో కూలీలకు ఎండ నుండి రక్షణ కోసం షెడ్లు (చావనీలు), తాగునీరు, తగిన విశ్రాంతి సమయాలు, ఉష్ణగ్రత్త నివారణ చర్యలు మరియు అత్యవసర సమయాల్లో వెంటనే వైద్య సహాయం వంటి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం --2005 సెక్షన్ 26, షెడ్యూల్--2 ప్రకారం పని ప్రదేశాల్లో కూలీలకు ఈ సౌకర్యాలు కల్పించడం చట్టబద్ధ హక్కు అని తెలిపారు. కూలీల హాజరు నమోదు సమయంలో తలెత్తే సాంకేతిక సమస్యల వల్ల వారిని ఇబ్బంది పెట్టవద్దని కూడా అధికారులను కోరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కుమ్మరికుంట్ల యువకులు గంధసిరి వాసు, తండ ఉమేష్ పాల్గొన్నారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149